# వాస్తవం

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

సోమవారం 21.09.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## బీసీలకు రాజ్యాధికారం దక్కకుండా కుట్రలు



**కాచిగూడ, సెప్టెంబర్ 20 :** ప్రజాస్వామ్యానికి బీసీలే పునాదిరాళ్లు అని, అలాంటి బీసీలకు రాజ్యాధికారం దక్కకుండా అగ్రవర్ణాలు కుట్రలు పన్నుతున్నాయని శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధు సూదనాచారి ఆరోపించారు. ఆదివారం కాచిగూడలో జరి గిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ బీసీ ఉద్యోగ సం ఘాల ప్రతినిధుల సమావేశానికి మధుసూదనాచారి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మధుసూదనాచారి మాట్లాడుతూ.. ప్రపంచాన్ని శాసించేది రాజ్యాధికారం, డబ్బేనని, అవి ఉన్నవారే నేటి సమాజంలో రాణిస్తున్నారని పేర్కొన్నారు. బీసీలు ఎదగకుండా కులాల వారీగా విభజించి అణగదొక్కుతున్నారని, అందుకు వ్యతిరేకంగా బీసీలంతా ఏకమై ఉద్యామించాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ.. 'బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలి. బీసీల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రీమిలేయర్‌ను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు.

## అటు కేసీఆర్.. ఇటు రేవంత్

**ఖాళీ ఉన్న మంత్రపదవులు భర్తీ చేయకుండా మూడేండ్ల కాలం పూర్తి చేయడం అవివేక రాజకీయమే కదా? ఎందరో ఆశావహులు ఉన్నారు.అలాంటి వారితో కనీసం సగం కాలానికన్నా మంత్రిపదవులు భర్తీ చేసి ఉంటే బాగుండేది.అదేవిధంగా ఖాళీగా ఉన్న కార్పొరేషన్ల పదవులు భర్తీ చేయకుండ నాన్చివేత ధోరణితో మూడేండ్ల కాలం పూర్తయింది.అంటే ఈ మూడేండ్ల కాలం అనవసరంగా వృథా చేసుకున్నట్లే కదా? పార్టీ మళ్లీ అధికారంలో వచ్చేది ఎప్పుడు? పార్టీనే నమ్ముకున్న కార్యకర్తలు,నేతలకు న్యాయం చేసేది ఎప్పుడు? వారికి పదవులు దక్కేది ఎప్పుడు? అంటే సమాధానమే లేదు.**

# మధ్యలో కాంగ్రెస్ ఖతం





6లో..

- కేసీఆర్‌ని టార్గెట్ చేస్తే మళ్లీ కాంగ్రెస్ గెలుస్తుందా?
- తేలని విచారణలతో కాలం వృథా
- కల్వకుంట్ల భూ దోపిడీ నిజమేనా?
- విచారణతో తేలే నిజాలేంటి?
- రేవంత్ కుటుంబంపైన ఆరోపణల సంగతేంటి?
- స్వీయ విచారణ చేయించుకుంటారా?
- ఒకరి బొక్కలు..లెక్కలు బయటపెట్టుకుంటే మేలే
- మంత్రివర్గ విస్తరణ చేయలేకపోవడం వైఫల్యమే
- కార్పొరేషన్ల పదవులు భర్తీ చేయకుండా నమ్ముకున్న కార్యకర్తలు,నేతలకు అన్యాయం
- పాలనలో పట్టులేకుండా ఏడుపుగొట్టు రాజకీయాలెందుకు?

సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్‌ని దోషిగా నిలబెడితే జనం మళ్లీ తనకే పట్టం కడుతారని అనుకుంటున్నారా? ఆయనకు ఇదే రాజకీయ చేయమని ఎవరైనా సలహాదారులు సలహాలు ఇచ్చారా? లేక తనని ఓటుకు కోట్లు దొంగగా చిత్రీకరించి జైలుకు పంపించినందుకు ప్రతీకారంగా కల్వకుంట్ల కుటుంబాన్ని దోపిడీ ముఠాగా ప్రజల్లో నిలబెట్టాలన్న తన అంతర్లీన లక్ష్యంగా ఉండి ఇప్పుడు భూముల లెక్కలు తోడుతున్నారా? అనేది ప్రశ్నార్థకంగా ఉంది.ఏది ఏమైనప్పటికీ తేలని అంశాలను పట్టుకుని రేవంత్ రాజకీయాలను ఈదుతున్నారని,ఇలాంటి వాటితో పాలనాకాలాన్ని వృథా చేసుకోవడం రాజకీయ తప్పిదమే అవు తుందంటున్నారు.ఎందుకంటే ఉన్న తక్కువ సమయంలో జనంలో కాంగ్రెస్ పాలన పట్ల మంచి అభిప్రాయాన్ని ఏర్పర్చుకో వడానికి చేపట్టాల్సిన చర్యలు, అమలు చేయాల్సిన సంక్షేమ పథకాల మీద దృష్టి నిలపాల్సిందిపోయి కేవలం కేసీఆర్ తోకపట్టుకుని రాజకీయం చేస్తా అనడం సరియైనది కాదు.అయితే ఒక్కటి మాత్రం నిజం..గడిచిన కేసీఆర్ పాలనా కాలంలో భూ దోపిడీ జరిగిన మాట నిజమే..అదేవిధంగా ఇప్పుడు రేవంత్ పాలనాకాలంలో కూడా అదే తరహా దోపిడీ నడుస్తున్నది కూడా అంతే నిజం.ఈ వ్యవహారంపైన ఖచ్చితంగా నిజానిజాలు వెలుగులోకి రావాల్సిందే.అసలు వందల ఎకరాల భూములు,ఫాం హౌజ్‌లు,వందల కోట్ల రూపాలయ ఆస్తులు తక్కువ సమయంలో సంపాదిస్తున్నారంటే అది ఖచ్చితంగా అవినీతి అక్రమ సంపాదనే.

కె.ఆర్ ఉన్నమాట

- భూముల విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- ప్రభుత్వం తీసుకునే ప్రతీ చర్య చట్టబద్ధంగా, పారదర్శకంగా ఉంటుంది

# 'భూముల రీ-సర్వే'కి సహకరించాలి



- ప్రజల భూమిని లాక్కునే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు
- రెచ్చగొట్టే విష ప్రచారాలను నమ్మొద్దు

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**హైదరాబాద్, సెప్టెంబర్ 20:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'భూముల రీ-సర్వే' కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించాలని రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా దళితుల భూములలో అంగుళం భూమిని కూడా ప్రభుత్వం లాక్కోదని.. రెచ్చగొట్టే విష ప్రచారాలను నమ్మొద్దని మంత్రి కోరారు. ప్రజల భూమిని తీసుకునే ఆలోచన ప్రభుత్వానికి లేదని ఆయన స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి హయాంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ రీ-సర్వే కార్యక్రమం ముఖ్య ఉద్దేశాలను మంత్రి వెల్లడించారు. ఆధునిక టెక్నాలజీ సహాయంతో డిజటల్ సర్వే చే యించి.. భూ విస్తీర్ణాన్ని కచ్చితంగా నమోదు చేయడం, తద్వారా భూవివా దా లకు శాశ్వత పరిష్కారం చూపించడం, భూ ఆక్రమణలపై విచారణ చేయిం చడం, తద్వారా ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించడం, ధరణిలో లోపాలను సవరించడానికి, నిషేధిత భూముల జాబితాలో చేర్చిన ప్రైవేట్ భూముల వ్యవహారంలో వాస్తవాలు తెలుసుకోవడానికి ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం, ప్రతి భూమికీ ఒక ఐడీ నెంబరును కేటాయించడం, దళిత గిరిజన భూములను సర్వే చేసి వారికి యాజమాన్య హక్కులు కల్పించడం, తద్వారా భూమిపై హక్కులను కల్పించడంతో పాటు ప్రభుత్వ పథకాలు, ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవడానికే ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.ఇప్పటికే నారాయణపురం, నూతనకల్, మద్దిరాలలోని 15 రెవెన్యూ గ్రామాల్లో సర్వే నిర్వహించి దశాబ్దాలుగా కొనసాగుతున్న భూ సమస్యలకు పరిష్కారం చూపించామని పొంగులేటి తెలిపారు. కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం విష ప్రచారం చేసి ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. భూముల విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం తీసుకునే ప్రతీ చర్య చట్టబద్ధంగా, పారదర్శకంగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు

# నీతికి ,నిజాయితీకి మారుపేరే యాదవులు

**అఖిల భారత యాదవ మహాసభ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బండి సదానందం**

**వాస్తవం : మందమర్రి:**



మంచిర్యాల జిల్లా మందమర్రి మున్సిపాలిటీ లోని ఇందు గార్డెన్స్ ప్రాంగణంలో అఖిల భారత యాదవ మహాసభ నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అఖిల భారత యాదవ మహాసభ మంచిర్యాల జిల్లా సంఘం అధ్యక్షులు బండి సదానంద ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. మంచిర్యాల జిల్లాలోని 18 మండలాల ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదవ కుల నాయకులు మాట్లాడుతూ.. యాదవులు కలిసిమెలిసి ఉండాలని అదేవిధంగా ఒకరికొకరు చేదోడు వాదోడుగా ఉంటూ యాదవ కులంలో ఏ ఒక్కరికి సమస్య వచ్చిన అందరం ఏకంగా సమస్యను ఎదుర్కొని, పరిష్కార మార్గాన్ని వెతకాలని సూచిస్తూనే.. బండి సదానందం అడుగుజాడల్లో మన కులాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాలని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా బండి సదానందం మాట్లాడుతూ.. ఈ భూమీ్మద నాటి కాలం నుండి ,నేటి వరకు నీతి, నిజాయితీకి మారుపేరుగా యాదవ కులం ఉందంటూ. . పాత జ్ఞాపకాలను గుర్తు చేస్తూ ..శ్రీకృష్ణుడు పుట్టినటు వంటి ఈ భూమిపై యాదవ కులానికి ఆదరణ పెంచా లని ,ఈ కులంలో పుట్టినందుకు, నేను చాలా సంతోషపడుతున్నానని, ఈ సంతోషాన్ని –నాతోపాటు కులంలో పుట్టిన అందరికీ అందజేయాలనే.. ఆకాంక్షతో పాటు, మంచిర్యాల జిల్లాలో ఉన్నటువంటి గ్రామాలలో రానున్న రోజుల్లో గ్రామ కమిటీలు ,మండల కమిటీలు ఏర్పాటుచేసి ,కొద్ది రోజుల్లో ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలలో నివసిస్తున్న యాదవ కులస్తులందరినీ ఏకం చేస్తామన్నారు.

# ప్రేమ ,ఈర్ష్య హత్యకు కారణం

**పురుగుల మందు బలవంతంగా తాగించి హత్య**

**సాంకేతిక ఆధారాలతో నిందితుల అరెస్ట్**

**సంచలనం సృష్టించిన యువతి హత్య కేసును ఛేదించిన గోదావరిఖని పోలీసులు**

**వాస్తవం : గోదావరిఖని**



గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన యువతి అనుమానాస్పద మృతి కేసును గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా గుర్తించిన జెట్టి నవీన్ కుమార్‌ను ఆదివారం ఏసీపీ మడత రమేష్ ఆధ్వర్యంలో గోదావరిఖని బ్రిడ్జి గంగానగర్ ప్రాంతంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అదేవిధంగా సింగరేణి సంస్థలో ఓవర్‌మన్‌గా పనిచేస్తున్న బొమ్మకంటి రవికుమార్‌ను ఓసీపీ-05 గని వద్ద అదుపులోకి తీసుకున్నారు . గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక యువతి అనుమానాస్పద స్థితిలో ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందిన ఘటనపై కేసు నమోదైంది. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు,పెద్దపల్లి డీసీపీ పర్యవేక్షణలో గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ శాస్త్రీయ పద్ధతిలో దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరా దృశ్యాలు కాల్ డేటా కాల్ రికార్డులు ఇతర సాంకేతిక ఆధారాలను సమగ్రంగా విశ్లేషించారు. ఈ ఆధారాల ద్వారా నిందితుల కదలికలను గుర్తించి కేసును ఛేదించారు. ప్రధాన నిందితుడు నవీన్ కుమార్‌కు ఇప్పటికే భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. 2022లో సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న యువతితో అతనికి పరిచయం ఏర్పడింది. భార్యాభర్తల మధ్య కుటుంబ విభేదాల కారణంగా నవీన్ కుమార్ కొంతకాలంగా కుటుం బానికి దూరంగా ఉంటున్నాడు. కళాశాలకు వచ్చే క్రమంలో యువతితో అతనికి పరిచయం ఏర్పడి,అనంతరం అది సన్నిహిత సంబంధంగా మారింది. ఈ సంబంధాన్ని వివాహం వరకు తీసుకెళ్లాలని నవీన్ కుమార్ భావించి నట్లు దర్యాప్తులో వెల్లడైంది. యువతి డిప్లొమా పూర్తి చేసిన అనంతరం హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవి ద్యాలయంలో బీటెక్ మైనింగ్ చదువుతున్న సమయంలో శిక్షణ నిమిత్తం గోదావరిఖనికి వచ్చింది. ఈ సమయంలో ఆమెకు బొమ్మకంటి రవికుమార్‌తో పరిచయం ఏర్పడింది. యువతి నవీన్ కుమార్‌కు దూరంగా ఉంటూ రవికుమార్‌తో సన్నిహితంగా మెలగడాన్ని నవీన్ కుమార్ తట్టుకోలేకపోయాడు. దీంతో యువతిపై అతనికి తీవ్ర ఆగ్రహం పెరిగినట్లు దర్యాప్తులో వెల్లడైంది ఈ నేపథ్యంలో యువతిని హత్య చేయాలని ముందుగానే నిర్ణయించుకున్న నవీన్ కుమార్ 12-09-2026న ముందస్తు ప్రణాళికతో పురుగుల మందును ఒక నీటి సీసాలో నింపుకుని తన ఎకోస్పోర్ట్ కారులో ఉంచుకున్నాడు అదే రోజు సాయంత్రం విధులు ముగించుకుని ఆటోలో వెళ్తున్న యువతిని ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్స్ వద్ద తన కారులో ఎక్కించుకున్నాడు. అనంతరం ఎన్టీపీసీ ఎఫ్‌సీఎల్ ఐఓసీ ప్రాంతాల్లో కారులో తిప్పుతూ ఆమెతో వాగ్వాదానికి దిగాడు రవికుమార్ తనపై అత్యాచారం చేయడం వల్లే తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు పేర్కొంటూ ఒక సూసైడ్ నోట్ రాయించాడు. ఆ నోట్‌ను ఆమె ఫోన్‌తో ఫొటో తీసిన అనంతరం ముందుగానే సిద్ధం చేసుకున్న పురుగుల మందును యువతికి బలవంతంగా తాగించినట్లు దర్యాప్తులో వెల్లడైంది పురుగుల మందు తీసుకోవడంతో యువతి కారులోనే స్పృహ కోల్పోయింది. ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందించే అవకాశం ఉన్నప్పటికీ తన నేరం బయటపడుతుందనే భయంతో నవీన్ కుమార్ ఉద్దేశపూర్వకంగా వైద్య సహాయం అందించడంలో జాప్యం చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. యువతి వెంటనే మృతి చెందకపోవడంతో నవీన్ కుమార్ కొంతసేపు కారును వివిధ ప్రాంతాల్లో తిప్పుతూ వైద్య సహాయం అందించడంలో ఆలస్యం చేశాడు. అనంతరం యువతి స్పృహ కోల్పోయిన తరువాత ఆమె మొబైల్ ఫోన్ నుంచి ఆమె తండ్రికి ఫోన్ చేసి ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు నమ్మించే ప్రయత్నం చేశాడు. రాత్రి సుమారు 7:30 నుంచి 7:45 గంటల మధ్య యువతిని ఆమె ఇంటికి తీసుకెళ్లాడు. అనంతరం ఆమె తల్లిదండ్రులను కూడా కారులో ఎక్కించుకుని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాడు ఆసుపత్రికి చేరుకున్న అనంతరం నవీన్ కుమార్ అక్కడి నుంచి తప్పించుకుని పారిపోయాడు. యువతి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరుసటి రోజు మృతి చెందింది. యువతి మృతితో తన నేరం బయటపడుతుందనే భయంతో నవీన్ కుమార్ నేరానికి ఉపయోగించిన కారును కడిగినట్లు సూసైడ్ నోట్, పురుగుల మందు సీసా మొబైల్ సిమ్ కార్డులను తొలగించి ఆధారాలు లభించకుండా చేసేందుకు ప్రయత్నించినట్లు దర్యాప్తులో వెల్లడైంది అనంతరం హైదరాబాద్‌కు పారిపోయినట్లు పోలీసులు గుర్తించారు కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు సీసీ కెమెరా దృశ్యాలు కాల్ డేటా కాల్ రికార్డులు ఇతర సాంకేతిక ఆధారాలను సమగ్రంగా పరిశీలించారు వీటి ఆధారంగా నిందితుడి కదలికలను గుర్తించి అతడిని అదుపులోకి తీసుకున్నారు అదేవిధంగా బొమ్మకంటి రవికుమార్‌పై కూడా దర్యాప్తు కొనసాగుతోంది. మృతురాలు శిక్షణ నిమిత్తం గోదావరిఖనికి వచ్చిన సమయంలో రవికుమార్ ఆమెతో పరిచయం పెంచుకుని సన్నిహితంగా మెలిగినట్లు అనంతరం ఆమె ఇష్టానికి విరుద్ధంగా శారీరక సంబంధానికి పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపై పోలీసులు తదుపరి దర్యాప్తు చేస్తున్నారు. అలాగే మృతురాలు సింగరేణి అధికారులకు సమర్పించిన దరఖాస్తు ఆ దరఖాస్తుపై తీసుకున్న చర్యలు సింగరేణి అధికారుల నిర్లక్ష్యానికి సంబంధించిన ఆరోపణలు రవికుమార్‌పై వచ్చిన ఆరోపణలపై కూడా దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. కేసులో ఇప్పటివరకు సేకరించిన సాంకేతిక ఇతర ఆధారాల ఆధారంగా తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.

# నీరు లేని గోదారి... గణపయ్య నిమజ్జనం ఎలా?

**నాడు జలకళతో ఉప్పొంగిన గోదావరి నేడు నీటి కోసం ఎదురుచూపులు!**

**వాస్తవం : గోదావరిఖని**

గోదావరి గణపతి నవరాత్రి ఉత్సవాల సందడి ఊపందుకున్న వేళ గణపయ్య నిమజ్జనంపై చర్చ మొదలైంది. నిమజ్జనానికి ప్రధాన వేదికగా నిలిచే గోదావరి తీరంలో నీటి పరిస్థితి భక్తుల దృష్టిని ఆకర్షిస్తోంది. నాడు చూస్తే... గోదావరి నిండుకుండలా కనిపించేది. నీటి ప్రవాహంతో తీరం కళకళలాడేది. గణపతి నిమజ్జనాల సందర్భంగా భక్తులతో గోదావరి తీరం సందడిగా మారేది. నేడు చూస్తే...అదే గోదావరి ఒడిలో నీటి మట్టం తగ్గి వెలవెలబోతున్న పరిస్థితి కనిపిస్తోంది. దీంతో గణపయ్య నిమజ్జనానికి నీటి లభ్యత ఎలా ఉంటుంది? అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి.





# చెరువులో పడి వ్యక్తి మృతి

**మొబైల్ లొకేషన్‌తో బయటపడిన ఆచూకీ**



**వాస్తవం : మనోహరాబాద్**

ప్రమాదవశాత్తు చెరువులో పడి ఓ వ్యక్తి మృతి చెందిన విషాద ఘటన మనోహరాబాద్ మండల పరిధిలో చోటుచేసుకుంది. లింగారెడ్డిపేట గ్రామానికి చెందిన అబ్బుదారి స్వామి (38) మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్వామి శుక్రవారం రాత్రి వినాయక మండపాల వద్దకు వెళ్లాడు. అయితే రాత్రి అయినప్పటికీ ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. శనివారం వరకు కూడా స్వామి ఆచూకీ లభించకపోవడంతో అతని భార్య యాదమ్మ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు అందుకున్న పోలీసులు స్వామి మొబైల్ ఫోన్ ఆధారంగా అతని ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. మొబైల్ లోకేషన్ చెరువు పరిసరాల్లో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. ఈ క్రమంలో చెరువులో స్వామి మృతదేహాన్ని గుర్తించారు. అనంతరం మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెంది ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు. స్వామి మృతితో కుటుంబ సభ్యులు,బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# బోర్లంలో రెడ్డి సంఘానికి నూతన కార్యవర్గం

**అధ్యక్షుడిగా సంఘం సాయిరెడ్డి.. ప్రధాన కార్యదర్శిగా పెట్లోళ్ల దేవేందర్ రెడ్డి**

**వాస్తవం : బాన్సువాడ:**



బాన్సువాడ మండలం బోర్లం గ్రామంలో రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు రెడ్డి సంఘం కుటుంబ సభ్యులు, సభ్యుల ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించి నూతన పాలకవర్గాన్ని ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా సంఘం సాయిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా గొబ్బురు భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పెద్ద పట్లోళ్ల దేవేందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా బసిరెడ్డి సుధాకర్ రెడ్డి, కోశాధికారిగా బంబెర రాజిరెడ్డి ఎన్నికయ్యారు. సలహాదారులుగా సంఘం పాపిరెడ్డి, చిన్నపట్లోళ్ల వెంకట్రాంరెడ్డి, క్యాంపు సంఘం శ్రీనివాస్ రెడ్డి, పట్లోళ్ల పర్వారెడ్డి, కమటాల శ్రీనివాస్ రెడ్డి, గొబ్బురు జనార్దన్ రెడ్డిలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. సమావేశానికి హాజరై కార్య క్రమాన్ని విజయవంతం చేసిన సంఘ కుటుంబ సభ్యులు, సభ్యులకు నూతన పాలక వర్గం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది.

# ఆంజనేయస్వామి ఆలయంలో కుంకుమ పూజ



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండలంలోని కిషన్‌దాస్‌పేటలో గల భక్త ఆంజనేయస్వామి ఆలయంలో గణపతి ఉత్సవాలను పురస్కరించుకొని మహిళా భక్తులు ఆదివారం భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా చందుపట్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కుంభ పూజతో పాటు అన్న దాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ శ్రీకృష్ణ అర్జున గీత మందిర్‌లో గణపతి పూజలు



**వాస్తవం : గోదావరిఖని**

ఆదివారం ప్రధాన చౌరస్తాలో గల శ్రీశ్రీశ్రీ శ్రీకృష్ణ అర్జున గీత మందిర్‌లో ఆలయ కమిటీ అధ్యక్షులు నాగుల అమలానంద స్వామి ఆధ్వర్యంలో గణపతి నవరోత్సవాల సందర్భంగా కుంకుమ పూజ మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి హాజరై భక్తులకు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మచ్చ శంకర్,వడ్లూరి శ్రీనివాస్ కల్లపెల్లి నగేష్ ,సిహెచ్ చంద్రమౌళి, వడ్లూరి రాము ,గూడూరు శ్యాంసుందర్, యు ప్రభాకర్ ,రమేష్ ,సంపత్ ,మారుపాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190



# అంబేద్కర్‌ను విమర్శిస్తే దేశద్రోహులే

**-హమార ప్రసాద్‌ను కఠినంగా శిక్షించాలి**

**- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నత్తి మైసయ్య**



**వాస్తవం : మేడిపల్లి :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 396వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను కించపరిచే విధంగా రచనలు చేసిన హమారా ప్రసాద్ అరెస్టును స్వాగతిస్తూ, హమారా ప్రసాద్‌ను, అతనికి సహకరించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసు కోవాలని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత విజ్ఞానవంతుడై, అత్యున్నతమైన భారత రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు పై అసత్య ప్రచారాలు చేస్తూ, తన రచనల ద్వారా కించ పరుస్తున్న హమారా ప్రసాద్ అరెస్టును ఆశిస్తూ, రచించిన పుస్తకాలని సీజ్ చేయాలని, అతనికి సహకరించిన వ్యక్తులపై కూడా కఠిన చర్యలు తీసుకొని, భవి ష్యత్తులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి ఎవరు విమ ర్శించిన సహించేది లేదని నత్తి మైసయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య, అరుంధతి మాదిగ సంక్షేమ సంఘం బోడుప్పల్ అధ్యక్షుడు గరుగుల యాకయ్య, రాపోలు శ్రీరాములు, సాయి బండారి, మోతే రాజు, మైసగళ్ళశివ, గడ్డంరాజు, జడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ డిపో వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ ఏర్పాటు



**వాస్తవం : మేడిపల్లి :** మేడ్చల్ జిల్లా ఆటో యూనియన్ కార్యదర్శి బెజ్జల కృష్ణమూర్తి అధ్యక్షతన ఆదివారం ఉప్పల్ బస్ డిపో వద్ద ఆటో కార్మికులు ఏర్పాటు చేసుకొన్న ఏఐటీయూసీ యూనియన్ జెండాను రాష్ట్ర ఏఐటీయూసీ అధ్యక్షులు, ఆటో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఎగరవేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, మేడిపల్లి సీపీఐ మండల కార్యదర్శి రచ్చ కిషన్, దండు రమేష్, ఐలయ్య, మదార్, బాపిరాజు, అటో యూనియన్ నాయకులు బాబు పాల్గొన్నారు. ఉప్పల్ డిపో ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు రాజయ్య, కార్యదర్శి శ్రీనివాసగౌడ్, అధ్యక్షులు సంపతరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, పెద్దఎత్తున ఆటో డ్రైవర్స్ కార్మికులు పాల్గొన్నారు.

## ఇద్దరు కార్పొరేటర్ల చేతుల మీదుగా అన్న ప్రసాదం



**వాస్తవం :గోదావరిఖని**

గోదావరిఖని వినోద్ నగర్ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమంలో 9వ డివిజన్ కార్పొరేటర్ తాళ్లపల్లి యుగంధర్, 38వ డివిజన్ కార్పొరేటర్ నీలకంటి రాము పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు స్థానికులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు నూకల శ్రీను బెదా శంకర్ మల్లిక్ ప్రేమ్ రమేష్ చిన్నులు సందీప్ సుమన్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లిలో ఘనంగా గణపతి ఉత్సవాలు

**స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**



**వాస్తవం : భూపాలపల్లి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూర్ నగర్ 9వ వార్డు శ్రీ వినాయక కాలనీలో గణపతి నవ రాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఆరో రోజు కళ్యాణ్ రాజా శర్మ అయ్యగారి ఆధ్వర్యంలో కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి వెయ్యి దీపాలతో అలంకరణ చేశారు. కాలనీలోని కుటుంబాలన్నీ ఒకే చోట చేరి దీపాలు వెలిగించి, మంగళహారతులతో గణపతికి నీరాజనం పలికాయి. ఏడో రోజు ఆదివారం గణనాథుడికి మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించగా, కాలనీ కమిటీ మరియు దాతల సహకారంతో సుమారు 600 మంది భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ వినాయక కాలనీలో ప్రతిష్ఠించిన గణపతిని స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీవాసులంతా ఒకే కుటుంబంలా కలిసి ఉత్సవాలు నిర్వహించుకోవడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. అనంతరం కాలనీ చిన్నారులు, మహిళలతో ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, కార్యదర్శి పైతరి మహేష్, గౌరవ అధ్యక్షుడు సమాల లక్ష్మారెడ్డి, క్యాషియర్ పసునూటి సుమన్, రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రావుల కనకయ్య, విగ్రహ దాత పవన్ కుమార్, భాస్కర్ రెడ్డి, హరీష్, కోటేశ్వరరావు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ గోదాంలో అగ్ని ప్రమాదం

**సబ్సిడీ పరికరాలు దగ్ధం**



**వాస్తవం : అందోల్**

జోగిపేట వ్యవసాయ శాఖ గోదాంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. అందులో రైతులకు అందించాల్సిన సబ్సిడీ సామాను, రైతులకు సంబంధించిన కవితలు తగల బడిపోయాయి. అర్ధరాత్రి ఒకసారి గా మంటలు చిలరేగిపోవడంతో పక్కవారు అధికారులకు సమాచారం అందించారు. అధికారులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి తెలియజేయడంతో అగ్ని మాపక సిబ్బందికి అడ్డుగా ఉన్న రేకుల షెడ్డు జెసిబితో తొలగించి మంటలను అదుపులోకి తెచ్చారు. లేకుంటే ఇంకా భారీ ప్రమాదం జరిగేదని ప్రత్యక్ష సాక్షులుచెబుతున్నారు. ఇటీవలనే పట్టణం నడిబొడ్డులో రెండు ఏటీఎంలు దగ్ధమయ్యాయి. మళ్లీ వెంటనే ఇది.నాలుగు రోజులలో రెండు ప్రమాదాలు జరగడంతో పట్టణ ప్రజలు భయపడిపోతున్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సొసైటీ చైర్మన్



**వాస్తవం : చెన్నారావుపేట**

మృతుని కుటుంబాన్ని సొసైటీ చైర్మన్ భూక్య గోపాల్ నాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు.. శంకరం తండా గ్రామ పంచాయతీ కి చెందిన నాయకుడు భూక్య హనుమా నాయక్ తండ్రి గ్రామ సర్పంచ్ లావణ్య మామ భూక్య మంగ్య గత కొన్ని అనారోగ్యంతో బాధపడుతూ నిన్న రాత్రి మరణించారు. విషయాన్ని తెలుసుకున్న సొసైటీ చైర్మన్ భూక్య గోపాల్ నాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం హనుమా కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ఈ కార్యక్రమంలో అక్కల్ చెడ గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ మాజీ సర్పంచ్లు బద్రు నాయక్ స్వామి నాయక్ ఉప్పరపెల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వట్టే తిరుపతి రెడ్డి ,శోభన్ ,సూర్య, రమేష్, రాజు, బద్రు, వీరు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా అంబాల శివగౌడ్



**వాస్తవం : మద్దూరు**

సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా చేర్యాల కేంద్రానికి చెందిన అంబాల శివ గౌడ్ నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషి, నాయకత్వ పటిమను గుర్తించిన పార్టీ అధిష్ఠానం ఈ బాధ్యతలను అప్పగించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యదర్శి అంబాల శివగౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. యువతను ఏకం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతానని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. నూతన బాధ్యతలు స్వీకరించిన శివగౌడ్‌ను యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభినందించారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గద్దల మహేందర్, సొంటే విక్రమ్, నోముల సంతోష్, సంఘం శివ, బండి అఖిల్, గుడాల రాజేష్, పచ్చిమట్ల అఖిల్, రాచకొండ రాజు తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు. శివగౌడ్ నూతన బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు.

## ఘనంగా వినాయక శోభాయాత్ర

**వాస్తవం : మాడుగులపల్లి:**



మండల కేంద్రంలో తీగల సతీష్, సురేష్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక వేడుకలో ఆరవ రోజు శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర చేపట్టారు. డప్పు చప్పుళ్లు, నృత్యాల తో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ మండల నాయకులు చెరుకుపల్లి రాజు హాజరై వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శోభాయా త్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సైదమ్మ,శిరీష,నవ్య కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**వాస్తవం : చెన్నారావుపేట**

శంకరం తండా గ్రామపంచాయతీలో భూక్య హనుమ తండ్రి భూక్య మంగ్య నిన్న రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న చెన్నారావుపేట మండల ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్ మృతుదేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కొర్ర మోహన్ బద్రు మోహన్ ఎంపీటీసీ సాయిలు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం మండల అధ్యక్షునిగా సంగెం రామ చంద్రు ఎన్నిక



**వాస్తవం : చెన్నారావుపేట**

చెన్నరావుపేట మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షునిగా రామచంద్రు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి నర్సంపేట నియోజకవర్గ గౌరవాధ్యక్షులు పొదిల రామచందర్ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు సంగెం రమేష్ పరిశీలకులుగా హాజరయ్యారు. వీరి సమక్షంలో ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. మండల అధ్యక్షులుగా జల్లి గ్రామానికి చెందిన సంఘం రామ చంద్రు, ఉపాధ్యక్షునిగా, ఆరేల్లి కుమారస్వామి ( లింగాపురం) ప్రధాన కార్యదర్శిగా ఉప్పుల వీరస్వామి (చెన్నారావుపేట) కార్యవర్గ సభ్యులుగా నీలగిరి రవి గుడేలి యాకయ్య, నాగేల్లి సాంబయ్య ,కొత్తపెల్లి ప్రభాకర్ ,నరసయ్యను ఎన్నుకున్నారు. ఇట్టి ఎన్నిక సందర్భంగా అధ్యక్షులు రామచంద్రం మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నా ఎన్నికకు సహకరించిన రజక బాంధవులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా సెలెస్టియల్ హై స్కూల్ గణేష్ నిమజ్జనం



**వాస్తవం : సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణంలోని అశోక్ నగర్ లోని సెలెస్టియల్ హై స్కూల్ కరస్పాండెంట్ బుర్ర రాధకృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం గణేష్ నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, రకరకాల పిండి వంటలతో నైవేద్యాన్ని పెట్టి అనంతరం సెలస్టియల్ పాఠశాల నుండి ఊరేగింపు శోభాయమానంగా బయలుదేరి నేతన్న విగ్రహం మీదుగా ప్రారంభమై అంబేద్కర్ గాంధీ చౌక్ నుండి మానేరు తీరం చేరి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మచ్చ ఇందిర, ఉపాధ్యాయినిఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం

# రెండవ కళ్యాణ కట్టల్లో నాయి బ్రాహ్మణుల నిరసన

**దక్షిణ తీసుకున్నందుకు రూ.15 వేల జరిమానా విధించారంటూ ఆరోపణ**

**వాస్తవం : వేములవాడ**






దక్షిణ కాశీగా పేరుగాంచిన సుప్రసిద్ధి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయరెండవ కళ్యాణ కట్టల్లో విధులు నిర్వహిస్తున్న నాయి బ్రాహ్మణులు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఆలయ అధికారులు తమను అనుమానాస్పదంగా చూస్తూ పలు ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణులు మాట్లాడుతూ ....కళ్యాణ కట్టలకు వచ్చే భక్తులు తలనీలాలు సమర్పించుకున్న అనంతరం తమ ఇష్టపూర్వకంగా రూ.50, రూ. 100 దక్షిణగా ఇస్తే మాత్రమే స్వీకరిస్తున్నామని కొందరు భక్తులు టికెట్ తీసుకున్నాం మేము ఎలాంటి డబ్బులు ఇవ్వమని వెళ్లిపోతున్నా వదిలేస్తున్నామని, తాము భక్తుల వద్ద డబ్బులు డిమాండ్ చేయడం లేదని స్పష్టం చేశారు. అయితే అధికారులు తమను పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రెండు రోజుల క్రితం వరంగల్‌కు చెందిన కొందరు భక్తులు తలనీలాలు సమర్పించుకున్న అనంతరం నాయి బ్రాహ్మణులకు తమ ఇష్ట పూర్వకంగా దక్షిణ ఇచ్చారన్నారు. ఆలయ ఏఈఓ భక్తుల వద్దకు వెళ్లి నాయి బ్రాహ్మణులు డబ్బులు డిమాండ్ చేశారా..? అంటూ వీడియో తీసినట్లు వారు ఆరోపించారు. ఆ వీడియోను ఆలయ ఈఓకు అందచేసి ముగ్గురు నాయి బ్రాహ్మణులు రూ.15 వేల చొప్పున చెల్లించాలని ఆదేశించినట్లు వారు వాపోయారు.కళ్యాణ కట్టల్లో టికెట్ రుసుము రూ 50గా ఉందని ఇందులో రూ 30 స్థానికంగా వంశ పారంపర్యంగా విధులు నిర్వహిస్తున్న నాయి బ్రాహ్మణులకు చెల్లిస్తుండగా, రూ. 20 దేవస్థానం ఆదాయంలో జమవుతున్నట్లు వారు తెలిపారు. అదే విధంగా తాము కూడా ఎలాంటి జీతం లేకుండా విధులు నిర్వహిస్తున్నామని 3సంవత్సరాల క్రితం రెండవ కళ్యాణ కట్టలో పనిచేస్తున్న వేములవాడ రూరల్, అర్బన్ నాయీబ్రాహ్మణ సంఘానికి ఒక టికెట్ పైన 15రూపాయలు కమిషన్ ప్రతిపాదన పంపడం జరిగింది అది ఇంకా దేవాదాయ శాఖ కమిషనర్ గారి వద్ద పెండింగ్ లో ఉంది. టికెట్ రుసుములో నుంచి కనీసం రూ. 15 కమిషన్ ఇవ్వాలని కోరుతున్నామన్నారు.దేవస్థానం నుంచి గానీ, కాంట్రాక్టర్ నుంచి గానీ ఎలాంటి జీతం లేదా కమిషన్ లేకుండా సుమారు పదేళ్లుగా స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తుల మొక్కుబడులైన తలనీలాలు తీస్తూ తాము విధులు నిర్వహిస్తున్నామన్నారు. భవిష్యత్తులో తమకు కూడ స్థానిక నాయి బ్రాహ్మణుల మాదిరిగా కమిషన్ ఇస్తారనే ఆశతో ఇన్నాళ్లూ ఎదురుచూశామని, భక్తులు ఇచ్చిన దక్షిణ తీసుకున్న వారి నుండి రూ 15 వేలు చెల్లించాలంటూ ఒత్తిడి చేస్తూ డబ్బులు చెల్లించకపోతే విధులకు రావద్దంటూ చెబుతున్నారని నాయి బ్రాహ్మణులు ఆరోపించారు. తమ సమస్యలను పరిష్కరించకుండా, తమను పలు రకాలుగా ఇబ్బందుల గురిచేస్తున్న క్రమంలో విధులను బహిష్కరించి నిరసన తెలిపామన్నారు. అలాగే వేములవాడ దేవస్థానం మొదటి కళ్యాణకట్టలో అనాదిగా పనిచేస్తున్న నాయీబ్రాహ్మణలు పక్క రాష్టాలలో దేవస్థానంలో పని చేస్తున్న నాయీబ్రాహ్మనులకు జీతాలు కల్పించారని, మాకు కూడా కావాలని కోరుకుంటున్నారని ఈ సందర్భంగా వారికి మా రెండవ కల్యాణకట్ట నాయీబ్రాహ్మనుల సంపూర్ణ మద్దత్తు ఉంటుందని, వారికి జీతాలు కల్పిస్తూ, మాకు రూ. 15 లు కమిషన్ ఇప్పించాలని దేవస్థానం అధికారులను కోరారు. లేని పక్షంలో ఉమ్మడిగా వేములవాడ దేవస్థానం రెండు కళ్యాణకట్టలు బందు చేసి నిరసన కార్యక్రమంలు చేస్తామని వారు తెలియజేసారు. ఇప్పటికైనా మేము వేములవాడ ఆలయ అధికారులకు మా యొక్క సంపూర్ణ సహకారాలు ఉంటాయని, అధికారులు నుండి మాకు సహకారం అందిచలని కోరుకుంటున్నామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి నర్సయ్య, కళ్యాణ లక్ష్మణ్, గడ్డం తిరుపతి ,గడ్డం నరేష్, తిరుపతి, ప్రదీప్, కమలాకర్, ఓరుగంటి శ్రీశైలం, శేఖర్, అవధూతల దామోదర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## భౌతిక దేహానికి నివాళులర్పించిన చంద్రం ఫౌండేషన్ చైర్మన్ సైదులు గౌడ్



**వాస్తవం : మాడుగులపల్లి;**

మాడుగులపల్లి మండలంలోని దాచారం గ్రామానికి చెందిన బుర్రి వెంకన్న తల్లి బుర్రి సైదమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న చంద్రం ఫౌండేషన్ చైర్మన్ తిప్పర్తి మాజీ జడ్పిటిసి తండు సైదులు గౌడ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట మాడుగులపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లెంల ఏడుకొండలు, మండల నాయకులు పాల్వాయి సాగర్, పగిళ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి




**వాస్తవం : రామచంద్రపురం**

రామచంద్రపురం పోలీస్ స్టేషన్ పరిధిలో మయూరినగర్ వద్ద రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి. లారీ యువకుడి తల మీద నుండి వెళ్లడంతో యువకుడు తల భాగం నుజ్జునుజ్జు అయింది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున పోలీసులు. మృతి దేహని అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బాధిత కుటుంబానికి నల్లమోతు సిద్ధార్థ పరామర్శ



**వాస్తవం : మాడుగులపల్లి :**

మాడుగులపల్లి మండలం గుర్రప్పగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు దాసరి నాగరాజు సోదరుడు దాసరి సంజీవ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు తనయుడు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ ఆదివారం గుర్రప్ప గూడెంలోని వారి స్వగృహానికి వెళ్లి దాసరి సంజీవ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్ర ఇంద్రారెడ్డి, 7వ వార్డు కౌన్సిలర్ సందేశి అంజన్ రాజు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో డైరెక్టర్‌లకు సన్మానం



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి సింగిల్ విండో డైరెక్టర్ లుగా నియామకమైన చిలుక త్రిభువన్, మేడికాల తిరుపతి లను కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గొట్టె ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. వ్యవసాయానికి పెద్దపీటగా అండగా నిలుస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రుణాలు, ఎరువు మందులు అందించేలా డైరెక్టర్ లు అందుబాటులో ఉంటూ ప్రతి రైతుకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని గొట్టె ప్రభాకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి సత్యం గౌడ్, మర్రి మల్లేశం, మర్రి కృష్ణ, సుంకి శ్రీనివాస్, పులి నారాయణ డెబ్బటి వెంకన్న పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా నిర్మిస్తున్న విద్యుత్ నియంత్రిక గద్దె



**వాస్తవం : తిరుమలగిరి**

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని 11 వ వార్డు హై స్కూల్ ఎదురుగా గల్లీలో ప్రమాదకరంగా మూలమలుపు దగ్గర విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కోసం గద్దె నిర్మిస్తున్నారు. ప్రతిరోజు ఈ దారి గుండా ఆర్టీసీ బస్సు, స్కూల్ బస్సులు, ట్రాక్టర్లు ఆటోలు, పలు వాహనాలు వెళ్తుంటాయి. ఇది వీది రోడ్డు పక్కన సరిగ్గా మలుపు తిరిగే దగ్గర ఉండడం మూలంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నాయి. ఏ ప్రభుత్వ అధికారులైనా ఏదైనా అభివృద్ధి పనులు చేపడితే ఆ ప్రాంత, వీధి ప్రజల అభిప్రాయాలను సేకరించిన తర్వాత చేపట్టాల్సి ఉంది కానీ విద్యుత్ అధికారులు తమకేమీ పట్టనట్టు వారి ఇష్టానుసారంగా విద్యుత్తు ట్రాన్సఫార్మార్ గద్దెను నిర్మిస్తున్నారు. విద్యుత్ అధికారులు, మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే ట్రాన్సఫార్మార్ గద్దెను వేరేచోట నిర్మించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## కుర్మ గణేష్ మండలి ఆధ్వర్యంలో మహా అన్నదానం



**వాస్తవం: బీర్కూర్:** కిష్టాపూర్ గ్రామంలో కుర్మ గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. భక్తులతో పాటు గ్రామ సర్పంచ్ మనేవ్వా గంగొండ, ఉపసర్పంచ్ అట్కరి కృష్ణ , మాజీ సర్పంచ్‌లు, గ్రామ పెద్దలు,వార్డ్ మెంబర్లు కుర్మ గణేష్ మండలి సభ్యులు సంతోష్,మల్లేష్,శివ పి రయ్య, మహేష్,సాయి, రవి దూద్ గొండ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖో ఖో రాష్ట్ర స్థాయి పోటీలకు శెషాంక్ ఎంపిక

**వాస్తవం : చందుర్తి**



గురుకుల పాఠశాల బోయినిపల్లి మండలంలో తొమ్మిదవ తరగతి చదువుతున్న చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గసికంటి శెషాంక్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి ఖోఖో పోటీలో ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయినందుకు గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గసికంటి శంకర్-అరుణ దంపతులు అభినందనలు తెలియజేశారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



**వాస్తవం : ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలంలోనిఆరేపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ గుడి కందుల భూంరెడ్డి ఇటీవల మరణించగా ఉప సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల కార్తిక్ మృతుడు భూంరెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ భూంరెడ్డి లాంటి నాయకుడిని కోల్పోవడం గ్రామానికి తీరని లోటు. మీకు మేమున్నాం అండగా ఉంటాం అని కుటుంబా సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎలుక రామస్వామి, ఉపాధ్యక్షుడు గైన శ్రీనివాస్, ఆరేపల్లే సర్పంచ్ మోహన్ రావు, మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్‌లు మూగురాజు, గంగాచారి, లక్ష్మణ్, రమేష్, మహేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, మృతుని కుమారుడు సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శ్మశానవాటికలో సంచరిస్తున్న గుర్తు తెలియని వ్యక్తి

**పోలీసులకు సమాచారం అందించిన స్థానికులు**

**వాస్తవం : హుస్నాబాద్ :**


హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువుకు సమీపంలో ఉన్న శ్మశాన వాటికలో సంచరిస్తున్న గుర్తు తెలియని వ్యక్తిని ఆదివారం స్థానికులు గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు అక్కడికి చేరుకొని ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అయితే గుర్తు తెలియని వ్యక్తి గత ఐదు రోజుల నుండి శ్మశాన వాటిక పరిసర ప్రాంతాలలో సంచరిస్తున్నట్లు ఉండడం గమనార్హం. కాగా శ్మశాన వాటికలోని ఘోరీల మధ్య పడుకుంటున్నట్లు స్థానికులు చెప్తున్నారు. అయితే ఆ వ్యక్తి హిందీ భాషలో మాట్లాడుతున్నట్లు, తన యొక్క వివరాలను స్పష్టంగా చెప్పలేకపోతున్నట్లు తెలిసింది. అతడి ప్రవర్తనను బట్టి మానసిక పరిస్థితి సరిగా లేనట్లు ఉందని స్థానికులు తెలిపారు. తన వెంట తెచ్చుకున్న సంచిని పరిశీలించగా అందులో అతడి దుస్తులు, దుప్పటి కనిపించాయి. పోలీసులు ఆ గుర్తు తెలియని వ్యక్తి యొక్క వివరాలను, ఏ ప్రాంతం వాడు, ఎక్కడి నుంచి వచ్చాడు, శ్మశాన వాటిక లోనే ఎందుకు తలదాచుకుంటున్నాడు, ఎవరికీ కనబడకుండా అక్కడే ఉండడానికి గల కారణాలు ఏమిటి? తదితర విషయాలను తెలుసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఏదేమైనప్పటికీ పోలీసుల విచారణలో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## బెల్ట్ షాపు తొలగించాలని
# యువకుడి వినూత్న వినతి

**అబ్కారీ శాఖ అధికారులకు కోరిన గౌరవెల్లి గ్రామస్తుడు**

**వాస్తవం : హుస్నాబాద్ :**



మద్యపానం కారణంగా కుటుంబంలో కలహాలు, అప్పుల భారం, పిల్లల చదు వులపై తల్లిదండ్రుల నిర్లక్ష్యం వంటి అనేక కారణాల చేత సమస్యలు తలెత్తు తున్నాయని గౌరవెల్లి గ్రామానికి చెందిన నందారపు సంపత్ అనే యువకుడు వినూత్న రీతిలో ఆబ్కారీ శాఖ అధికారులకు  వినతి పత్రం ఇచ్చాడు. గౌరవెల్లి గ్రామంలో అనధికారికంగా కొనసాగుతున్న బెల్ట్ షాపులను గుర్తించి వెంటనే తొలగించాలని గ్రామస్తులు తరఫున విన్నవించాడు. గ్రామంలో బెల్ట్ షాపులు ఉండడం వల్ల మద్యం సులభంగా దొరకడం, అందుబాటులో ఉండడం చేత కుటుంబాలు గుల్ల అవుతున్నాయని పేర్కొన్నాడు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు  అవకాశం ఉందన్నాడు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిం చడ ం వల్ల మహిళలు, పిల్లలు, వృద్దులు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని వినతి పత్రంలో పేర్కొన్నాడు. అధిక మద్యపానం సేవించడం వల్ల ఆరోగ్య సమ స్యలతో పాటు వైద్య ఖర్చుల భారం కూడా పెరిగి కుటుం బాలు చితికి పోతు న్నాయని పేర్కొన్నాడు. కాబట్టి వెంటనే సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టి గౌరవెల్లి గ్రామంలో బెల్ట్ షాపులు తొలగించాలని గ్రామస్తులు తరఫున సంపత్ కోరాడు.

## రుద్రారం శ్రీ గణేష్ దేవస్థానంలో
# వైభవంగా బ్రహ్మోత్సవాలు

**వాస్తవం : పటాన్ చెరు**

ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రుద్రారం గ్రామంలో ప్రసిద్ధి చెందిన గణేష్ దేవస్థానంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా కొనసాగుతున్నాయి. ఆలయ ప్రాంగణం గణపతి నామస్మరణతో, వేద మంత్రోచ్ఛారణలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు నిర్వహిస్తుండటంతో స్వామివారిని దర్శించుకునేం దుకు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, ఆయన సతీమణి, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ దంపతులు గణేష్ గడ్డ శ్రీ గణేష్ దేవస్థానాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, విఘ్నేశ్వరుని ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రో చ్ఛారణల మధ్య కాట శ్రీనివాస్ గౌడ్ దంపతులకు ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసా దాలను అంద జేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు కాట దంపతులను ఘనంగా సన్మా నించి స్వామివారి ఆశీస్సులు అందించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు గణ పతి నామస్మరణ చేస్తూ, భక్తి పారవశ్యంలో స్వామి వారిని దర్శించుకున్నారు.




## మరమ్మతులను
## పూర్తి చేయించిన మీసం లవ కుమార్

**వాస్తవం : జూబ్లీహిల్స్**

యూసఫ్ గూడ డివిజన్ (జూబ్లీహిల్స్ నియోజకవర్గం )అశోక్ కిరాణా షాప్ ఎదురుగా ఇటీవల డ్యామేజ్ అయిన మ్యానువల్ వద్ద రాకపోకలను ఇబ్బందులను స్థానికుల ఫిర్యాదు మేరకు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి మరమ్మతులు స్వయంగా పాల్గొని కింది స్థాయి సిబ్బందిచే పూర్తి చేయించారు డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం లవకుమార్.



## ణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న
## మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్



**వాస్తవం : మేడిపల్లి :** బోడుప్పల్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా బోడుప్పల్‌లోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా గణేష్ మండపాల్లో విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథుడికి పుష్పాలు సమర్పించి, భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేసి ప్రజలందరికీ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాల్లో కూడా అజయ్ యాదవ్ పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, యువత మరియు భక్తులతో కలిసి కార్యక్రమాల్లో పాల్గొని వారితో ఆప్యాయంగా మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, యువత మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అశ్రునయనాల మధ్య
# సర్పంచ్ సుజాతకు అంతిమ వీడ్కోలు





**పాడె మోసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**అంత్యక్రియలకు భారీగా తరలివచ్చిన ప్రజలు**

**వాస్తవం : శంకరపట్నం**

శంకరపట్నం మండలంలోని తాడికల్ గ్రామ సర్పంచ్ దుర్గపు సుజాత (40) అంత్యక్రియలు ఆదివారం అశ్రునయనాల మధ్య నిర్వహించారు. గత కొన్ని నెలలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడు తున్న ఆమె కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. సుజాత మృతి సమాచారం అందుకున్న విషయం తాడికల్  గ్రామం శోకసంద్రమైంది. సర్పంచ్ మృతి విషయం తెలుసుకున్న మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణ హుటాహుటిన తాడికల్ గ్రామానికి చేరుకుని సుజాత పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పి ంచారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ పతాకాన్ని పార్థివ దేహంపై ఉంచి నివాళులు అర్పించారు. ఆమె భర్త దుర్గపు తిరుపతిని ఓదార్చారు. అనంతరం నిర్వహించిన అంతిమయాత్రలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని సుజాత పాడెను మోశారు. వైకుంతధామంలో నిర్వహించిన అంత్యక్రియల సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు కన్నీటితో కడపటి వీడ్కోలు పలికారు. సర్పంచ్‌గా గ్రామ అభివృద్ధికి సుజాత చేసిన సేవలను పలువురు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆమె మృతి గ్రామానికి తీరని లోటని



పేర్కొన్నారు. సర్పంచ్ సుజాతకు వీడ్కోలు కలిపిన వారిలో  మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి తిరుపతి గద్దపాక, మెట్ పల్లి ఫ్యాక్స్ చైర్మన్‌లు కీసర సంపత్, గోపగోని బసవయ్య గౌడ్, గాజుల మహేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, పార్టీ నాయకులు గట్టు తిరుపతి, ఉప్పుగల్ల మల్లారెడ్డి, గొట్టే మధు,జనగాం రాజయ్య,ఆడెపు అజయ్, బండారు రమేష్,పులికృష్ణ, అంతగిరి వినయ్ కు మార్, సమ్మయ్య, పి.సంపత్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు,పార్టీ అధ్యక్షులు, సంఘాల నాయకులు ఉన్నారు.

## చర్లలో యువ కవికి అరుదైన గౌరవం

**అక్షర కిరీటిగా కొంగురు ప్రదీప్**



**వాస్తవం : చర్ల**

శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఎటపాకలోని పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన 176వ జాతీయ ద్విశతాధిక కవి సమ్మేళనంలో చర్ల మండల యువ కవి కొంగురు ప్రదీప్ కు మార్ సత్తా చాటారు. 200 మందికి పైగా కవులు పాల్గొన్న ఈ మహా కవి సమ్మేళనానికి ముఖ్య అతిథిగా ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఐఏఎస్ హాజరయ్యా రు. శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరి భూషణం, జాతీయ ప్ర ణాళిక అధికారి పార్థసారథి, ప్రతినిధి జి.వరలక్ష్మి ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ వేదికపై చర్లకు చెందిన ప్రదీప్ కుమార్ తాను రాసిన “నా పల్లె కష్టాలు” అనే హృదయాన్ని హత్తుకునే కవితను వినిపించి అందరినీ ఆకట్టుకు న్నారు. పల్లె ప్రజల కష్టాలను కళ్ళకు కట్టినట్లు చెప్పిన తీరుకు సభలో మంచి స్పందన లభించింది. దీనికి గాను ఆయనకు భక్త రామదాసు వంశీయుల ఆధ్వ ర్యంలో “అక్షర కిరీటి” అనే ప్రతిష్టాత్మక బిరుదును ప్రదానం చేసి, జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ బిరుదు రావడం తో చర్ల మండల కవులు, ప్రముఖులు, యువకులు ప్రదీప్ కుమార్‌కు అభినందనలు తెలిపారు.

# అటు కేసీఆర్.. ఇటు రేవంత్

ఖాళీ ఉన్న మంత్రపదవులు భర్తీ చేయకుండా మూడేండ్ల కాలం పూర్తి చేయడం అవివేక రాజకీయమే కదా? ఎందరో ఆశావహులు ఉన్నారు.అలాంటి వారితో కనీసం సగం కాలానికన్నా మంత్రిపదవులు భర్తీ చేసి ఉంటే బాగుండేది.అదేవిధంగా ఖాళీగా ఉన్న కార్పొరేషన్ల పదవులు భర్తీ చేయకుండ నాన్చివేత ధోరణితో మూడేండ్ల కాలం పూర్తయింది.అంటే ఈ మూడేండ్ల కాలం అనవసరంగా వృథా చేసుకున్నట్లే కదా? పార్టీ మళ్లీ అధికారంలో వచ్చేది ఎప్పుడు? పార్టీనే నమ్ముకున్న కార్యకర్తలు,నేతలకు న్యాయం చేసేది ఎప్పుడు? వారికి పదవులు దక్కేది ఎప్పుడు? అంటే సమాధానమే లేదు.

# మధ్యలో కాంగ్రెస్ ఖతం






- కేసీఆర్‌ని టార్గెట్ చేస్తే మళ్లీ కాంగ్రెస్ గెలుస్తుందా?
- తేలని విచారణలతో కాలం వృథా
- కల్వకుంట్ల భూ దోపిడీ నిజమేనా?
- విచారణతో తేలే నిజాలేంటి?
- రేవంత్ కుటుంబంపైన ఆరోపణల సంగతేంటి?
- స్వీయ విచారణ చేయించుకుంటారా?
- ఒకరి బొక్కలు..లెక్కలు బయటపెట్టుకుంటే మేలే
- మంత్రివర్గ విస్తరణ చేయలేకపోవడం వైఫల్యమే
- కార్పొరేషన్ల పదవులు భర్తీ చేయకుండా నమ్ముకున్న కార్యకర్తలు,నేతలకు అన్యాయం
- పాలనలో పట్టులేకుండా ఏడుపుగొట్టు రాజకీయాలెందుకు?

**సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్‌ని దోషిగా నిలబెడితే జనం మళ్లీ తనకే పట్టం కడుతారని అనుకుంటున్నారా? ఆయనకు ఇదే రాజకీయ చేయమని ఎవరైనా సలహాదారులు సలహాలు ఇచ్చారా? లేక తనని ఓటుకు కోట్లు దొంగగా చిత్రీకరించి జైలుకు పంపించినందుకు ప్రతీకారంగా కల్వకుంట్ల కుటుంబాన్ని దోపిడీ ముఠాగా ప్రజల్లో నిలబెట్టాలన్న తన అంతర్లీన లక్ష్యంగా ఉండి ఇప్పుడు భూముల లెక్కలు తోడుతున్నారా? అనేది ప్రశ్నార్థకంగా ఉంది.ఏది ఏమైనప్పటికీ తేలని అంశాలను పట్టుకుని రేవంత్ రాజకీయాలను ఈదుతున్నారని,ఇలాంటి వాటితో పాలనాకాలాన్ని వృథా చేసుకోవడం రాజకీయ తప్పిదమే అవు తుందంటున్నారు.ఎందుకంటే ఉన్న తక్కువ సమయంలో జనంలో కాంగ్రెస్ పాలన పట్ల మంచి అభిప్రాయాన్ని ఏర్పర్చుకో వడానికి చేపట్టాల్సిన చర్యలు, అమలు చేయాల్సిన సంక్షేమ పథకాల మీద దృష్టి నిలపాల్సిందిపోయి కేవలం కేసీఆర్ తోకపట్టుకుని రాజకీయం చేస్తా అనడం సరియైనది కాదు.అయితే ఒక్కటి మాత్రం నిజం..గడిచిన కేసీఆర్ పాలనా కాలంలో భూ దోపిడీ జరిగిన మాట నిజమే..అదేవిధంగా ఇప్పుడు రేవంత్ పాలనాకాలంలో కూడా అదే తరహా దోపిడీ నడుస్తున్నది కూడా అంతే నిజం.ఈ వ్యవహారంపైన ఖచ్చితంగా నిజానిజాలు వెలుగులోకి రావాల్సిందే.అసలు వందల ఎకరాల భూములు,ఫాం హౌజ్‌లు,వందల కోట్ల రూపాలయ ఆస్తులు తక్కువ సమయంలో సంపాదిస్తున్నారంటే అది ఖచ్చితంగా అవినీతి అక్రమ సంపాదనే.**

తెలంగాణలో గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో పదేండ్ల బీఆర్ఎస్ పాలనకు విరామం పడిన విషయం తెల్సిందే. అయితే తెలంగాణలో కేసీఆర్ చరిత్ర ముగిసిందని, బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని అనేవారికి కేసీఆర్ పాలనకు విరామం అంటే ఇబ్బందిగా అన్పించొచ్చు.అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు విరామం మాత్రమే కానీ ముగింపు కాదనేది గుర్తించాల్సిన నిజం.ఇలా ఎందుకు అనాల్సి వస్తోందంటే రేపటిరోజున కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారం నిలుపుకుంటుందా? సీఎం రేవంత్ తన పాలనా తీరుతో జనాలని మెప్పించి అధికారాన్ని మళ్లీ నిలుపుకుంటారా? అనేది ఆ పార్టీ నేతల్లోనే ప్రశ్నార్థకంగా మారిన సందర్భంలో అలా అనాల్సివస్తోంది. వాస్తవానికి సీఎంగా రేవంత్ రెడ్డికి చక్కని అవకాశం చిక్కింది.అలా చిక్కిన అవకాశాన్ని రేవంత్ సద్వినియోగం చేసుకున్నారా? అనే విషయం ఆధారంగానే రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్‌కి అధికారం దక్కేది. ఇప్పటికే రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి దాదాపు మూడేండ్లు కావస్తోంది. మరో రెండేళ్లలో ఎన్నికలు.చివిరి సంవత్సరం ఎన్నికల సంవత్సరంగా ఉంటుంది.ఈ కాలంలో పార్టీ మారడాలు..టికెట్ల గోల..అసమ్మతి రాగాలు.. బుజ్జగింపులు. ..తెరవెనక మంత్రాంగాలతో సమయం గడిచి పోతుంది. ఇక మిగిలింది కేవలం ఒక్క సంవత్సరం మాత్రమే. మరి ఈ సంవత్సర కాలంలో రేవంత్ ఏం చేయబోతున్నారు? కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకొస్తారా? లేక వన్‌టైం వండర్‌గా మిగిలిపోతారా? అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా ఉంది. తెలంగాణ రాజకీయాల నుంచి కేసీఆర్‌ని శాశ్వతంగా ఔట్ చేయాలన్న లక్ష్యంగా సీఎంగా రేవంత్ రాజకీయం నడిచింది. అదే సమయంలో మౌనమే మళ్లీ అధికారాన్ని అందిస్తుందనే వ్యూహంలో మాజీ సీఎం కేసీఆర్ కాలం గడిపారు. అయితే కేసీఆర్‌ని టార్గెట్ చేస్తే కాంగ్రెస్‌కి మళ్లీ జనం ఓట్లు వేస్తారా? లేక గత పాలన కన్నా మెరుగైన పాలన అందిస్తే జనం మద్దతు ఉంటుందా? అంటే రెండో అంశానికే జనం ఆమోదం ఉంటుంది.మరి ఈ విషయం మరచి సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ చుట్టే రాజకీయం చేయడం వ్యూహాత్మకమా? లేక రాజకీయ తప్పిదమా? అనేది అంతుచిక్కని ప్రశ్న.ఫోన్ ట్యాపింగ్ నుంచి నేటి ఫాంహౌజ్ భూముల లెక్కల వరకు ముగింపులేని అగమ్యగోచర రాజకీయాన్నే రేవంత్ ఎన్నుకున్నట్లుగా ఉంది.తనకు చిక్కిన అవకాశంలో తన మార్క్ రాజకీయమే కన్పించాల్సిన చోట నిత్యం కేసీఆర్ జపమే కన్పించడం పూర్తిగా రాజకీయ వైఫల్యమే. ఆంధ్రప్రదేశ్‌లో కూడా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని అధికార పక్షంతోపాటు తెలుగుదేశం అనుకూల మీడియా నిత్యం వార్తల్లో ఉండేలా చేస్తుండటం గమనార్హం.ప్రతిపక్ష పార్టీ నేతను జనంలో డ్యామేజ్ చేస్తే తమకు మళ్లీ ప్రజలు పట్టం కడుతారనే వ్యూహం ఏపీలో మాదిరిగా తెలంగాణలో కూడా కొనసాగుతోంది.ఒక వ్యక్తినో లేక పార్టీ బలాన్ని జనంలో బలహీనపర్చాలంటే వారి మీద నిత్యం బురద జల్లడం కమీషన్లు,కేసులు,విచారణలతో కుదురుతుందనుకుంటే పొరపాటు.ఇలాంటి చర్యలతో ఇంకా జనంలో సానుభూతితోపాటు నిత్యం జనం నోళ్లలో నానేలా పరోక్షంగా వారి బలాన్ని చాటిచెప్పడమే అవుతుంది తప్ప మరొకటి కాదు.ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో అక్కడి ప్రతిపక్ష వైసీపీని జనంలో పలచన చేయడానికి ఏపీ అధికార కూటమి నేతలు వైఎస్ జగన్‌పైన నిత్యం ఆరోపణలు చేయడం, హేళనగా మాట్లాడటం వంటి చర్యలకు పూనుకోవడంతో వైసీపీ బలాన్ని పరోక్షంగా అక్కడి కూటమి నేతలే అంగీకరిస్తున్నట్లయింది.నిత్యం ప్రతిపక్ష పార్టీపైన బురద జల్లడం,ప్రతిపక్ష నేతలని టార్గెట్ చేయడం అంటేనే వారి బలాన్ని చూసి అధకార పార్టీలు భయపడుతున్నాయనే సంకేతాలు జనంలోకి వెళతాయి.అలాంటప్పుడు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా కేవలం ప్రతిపక్ష పార్టీలను,నేతలను తిట్ల దండకాలతో వారి ప్రభను దిగజార్చుతామంటే అది మానసిక ఆనందంగానే మిగిలిపోతుందే తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదు.ఇప్పుడు తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌజ్ లెక్కలు తేల్చుతాం అనే రేవంత్ హడావిడి దూకుడు రాజకీయం కేవలం నెలరోజుల ముచ్చటగానే మిగిలిపోతుంది తప్ప ఇంకొకటి కాదు.చివరికి కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఈ భూముల లెక్కల వ్యవహారం ఉంటుందనే అభిప్రాయం సర్వత్రా ఉంది. తెలంగాణ రాజకీయం అంతా భూముల చుట్టే తిరుగుతున్నట్లుగా ఉంది.గడిచిన బీఆర్ఎస్ పాలనా కాలంలో ధరణి అంటూ భూముల చుట్టే ఎక్కువ రాజకీయం నడవగా ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో కూడా అదే భూముల చుట్టే రాజకీయం నడుస్తోంది.మీ హయాంలో అన్ని లక్షల భూములను దోపిడీ చేశారని అధికార పక్షం అంటుండగా కాదు..కాదు మీరే భూ దోపిడీకి పాల్పడుతున్నారంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ విమర్శిస్తోంది.ఇలా అధికార,ప్రతిపక్ష పార్టీలపైన ముసురుకున్న భూముల దోపిడీ అసలు లెక్కలు తేలుతాయా? అనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా ఉంది.ఇప్పుడు సీఎం రేవంత్ కల్వకుంట్ల కుటుంబం భూ దోపిడీ చేసిందని అసెంబ్లీలో లెక్కలతో సహా వివరించి నెలరోజుల్లో నివేదిక అందాలని ఆదేశాలు జారీ చేశారు.ఇందుకు అనుగుణంగా అధికారులు కేసీఆర్ ఫాంహౌజ్ లెక్కలతోపాటు కేటీఆర్ జన్వాడ ఫాంహౌజ్ వివరాలను సేకరిస్తున్నారు.అయితే అక్రమంగా,చట్ట వ్యతిరేకంగా ఎవరు భూ దోపిడీకి పాల్పడినా ఆ లెక్కలు జనం ముంగిట తేల్చాల్సిందే.

**ఒక కేసీఆర్..ఒక రేవంత్..మధ్యలో కాంగ్రెస్ ఖతం అనేది ఇప్పుడు నడుస్తున్న రాజకీయంలోని అంతరార్థం.ఈ అర్థం హస్తిన కాంగ్రెస్ పెద్దలకు అర్థమవుతోందో లేదో? అర్థమయినా పోతే పోనీ మనకేంటి? అనే ధోరణిలో ఉన్నారా? అసలు కేసీఆర్ మార్క్ పాలనే జనం నోళ్లలో నానకుండా పాలన చేయాల్సిందిపోయి ఓ ముఖ్య మంత్రే నిత్యం అదిగో కేసీఆర్ అలా..ఇదిగో కేటీఆర్ ఇట్లా అంటూ జపం చేయడం రాజకీయ వైఫల్యం కాక ఏంటి? మీకు అధికారం కట్టబెడితే జన రంజక పాలన చేయడం మరచి నిత్యం ఏడుపుగొట్టు రాజకీయాలు చేస్తూ తేలని కమిషన్లు,దర్యాప్తులు చేపడుతూ ఉన్న సమయాన్ని వృథా చేయడం ఏం రాజకీయమో అని స్వంత పార్టీ నేతలే అంటున్నారు.**

ఇప్పుడు కల్వకుంట్ల కుటుంబం లక్ష కోట్ల భూ దోపిడీకి పాల్పడిందని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఆరోపణలు చేశారు.ఆ లెక్కల వివరాలను చదివి విన్పించారు.ఇందుకోసం నెలరోజుల్లో నివేదిక సిద్ధం చేయాలంటూ అధికారులను ఆదేశించారు.ఇదంతా బాగానే ఉంది.అయితే కల్వకుంట్ల కుటుంబం భూ దోపిడీకి పాల్పడిందని చేసిన ఆరోపణలు కేవలం ఆరోపణలుగానే ఉంటాయా? అసలు నిజానిజాల సంగతి పూర్తిగా తేల్చుతారా? అనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా ఉంది.ఓ వైపు భూ లెక్కలు తేల్చాలంటూ అధికారులను ఆదేశించి మరోపక్క ఎమ్మెల్యేలు,ఎంపీలను బస్సుల్లో ఫాం హౌజ్‌ల దగ్గరకు పంపించి హడావిడి చేస్తే ఏం ప్రయోజనం? ఇదంతా కేవలం ప్రచార ఆర్భాటం..ప్రజల్లో కేసీఆర్‌ని దోషిగా ప్రచారం చేసే ఎత్తుగడనా? అనే అనుమానం కల్గుతోంది.నిజంగా కేసీఆర్ కుటుంబం అక్రమంగా భూములను సంపాదించి ఉంటే ఆ లెక్కలను వెలికి తీయడానికి ప్రభుత్వ యంత్రాంగం ఉంది.అనేక రకాల శాస్త్రీయ పద్ధతులు ఉన్నాయి.ఇందుకోసం నిపుణులైన అధికారులను ఏర్పాటు చేసి వారితో అసలు లెక్కలు తేల్చవచ్చు.అలాకాకుండా ఫాం హౌజ్‌ల వద్దకు అధికార పార్టీ ప్రజాప్రతినిధులను పంపించి హడావిడి చేస్తే ఏం ప్రయోజనం?.అదేవిధంగా ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ కూడా సీఎం రేవంత్ రెడ్డి కుటుంబం మీద భూ దోపిడీ జరిగిందంటూ ఆరోపణలు చేస్తున్నారు.రేవంత్ రెడ్డి కుటుంబం కూడా వందల ఎకరాలను అక్రమ పద్ధతుల్లో సంపాదించిందని తీవ్రమైన విమర్శలను బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్,హరీశ్ రావు చేస్తున్నారు.మరి ఈ విమర్శలపైన కూడా సీఎం రేవంత్ రెడ్డి నిష్పక్షపాత కమిషన్ వేసి తన నిజాయితీ నిరూపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఎందుకంటే ప్రతిపక్ష పార్టీ నేతల మీద ఆరోపణలు చేసి లెక్కలు తీసే చర్యలకు పాల్పడినప్పుడు తమ మీద వచ్చిన ఆరోపణలపైన కూడా అదే స్థాయిలో విచారించి జనం ముందు నిజానిజాలను పెడితే అప్పుడు ప్రజల్లో విశ్వసనీయత ఉంటుంది.అలాకాకుండా కొందరు నేతలు నిత్యం చేస్తున్న ఆరోపణలు,ప్రత్యారోపణలతో ఉపయోగం శూన్యం. అయితే మీ భూ దోపిడీ ఇంత అంటే కాదు..కాదు మీ భూ దోపిడీ ఇంత అంటూ అధికార,ప్రతిపక్షాలు ఒకరి బొక్కలు మరొకరు బయటపెట్టుకుంటుండం శుభ పరిణామమే.అయితే ఈ భూ దోపిడీ లెక్కల బొక్కలన్నీ బయటకి వస్తాయన్నది పూర్తి అబద్ధం. ఈ తంతు అంతా కేవలం కొద్దిరోజులు మాత్రమే ఉంటుందనే అభిప్రాయం జనంలో ఉంది.అయితే ఇక్కడ ఒక ముఖ్యమైన విషయం చర్చించాల్సిన అవసరం ఉంది.సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్‌ని దోషిగా నిలబెడితే జనం మళ్లీ తనకే పట్టం కడుతారని అనుకుంటున్నారా? ఆయనకు ఇదే రాజకీయం చేయమని ఎవరైనా సలహాదారులు సలహాలు ఇచ్చారా? లేక తనని ఓటుకు కోట్లు దొంగగా చిత్రీకరించి జైలుకు పంపించినందుకు ప్రతీకారంగా కల్వకుంట్ల కుటుంబాన్ని దోపిడీ ముఠాగా ప్రజల్లో నిలబెట్టాలన్న తన అంతర్లీన లక్ష్యంగా ఉండి ఇప్పుడు భూముల లెక్కలు తోడుతున్నారా? అనేది ప్రశ్నార్థకంగా ఉంది.ఏది ఏమైనప్పటికీ తేలని అంశాలను పట్టుకుని రేవంత్ రాజకీయాలను ఈదుతున్నారని,ఇలాంటి వాటితో పాలనాకాలాన్ని వృథా చేసుకోవడం రాజకీయ తప్పిదమే అవుతుందంటున్నారు.ఎందుకంటే ఉన్న తక్కువ సమయంలో జనంలో కాంగ్రెస్ పాలన పట్ల మంచి అభిప్రాయాన్ని ఏర్పర్చుకోవడానికి చేపట్టాల్సిన చర్యలు, అమలు చేయాల్సిన సంక్షేమ పథకాల మీద దృష్టి నిలపాల్సిందిపోయి కేవలం కేసీఆర్ తోకపట్టుకుని రాజకీయం చేస్తా అనడం సరియైనది కాదు.అయితే ఒక్కటి మాత్రం నిజం..గడిచిన కేసీఆర్ పాలనా కాలంలో భూ దోపిడీ జరిగిన మాట నిజమే.. అదే విధంగా ఇప్పుడు రేవంత్ పాలనాకాలంలో కూడా అదే తరహా దోపిడీ నడుస్తున్నది కూడా అంతే నిజం.ఈ వ్యవహారంపైన ఖచ్చితంగా నిజానిజాలు వెలుగులోకి రావాల్సిందే.అసలు వందల ఎకరాల భూములు,ఫాం హౌజ్‌లు,వందల కోట్ల రూపాలయ ఆస్తులు తక్కువ సమయంలో సంపాదిస్తున్నారంటే అది ఖచ్చితంగా అవినీతి అక్రమ సంపాదనే.అధికారాన్ని అడ్డంపెట్టుకుని తక్కువ సమయంలో వందల కోట్లకు పడగలెత్తుతున్నవారి బొక్కలు..లెక్కలు తేలాల్సిందే.ఆ దిశగా రేవంత్ అడుగులు వేయడం మంచి పరిణామమే,.కానీ ఆయన మీద వస్తున్న ఆరోపణల లెక్కలు కూడా తేలడానికి చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలి.అప్పుడే రేవంత్ మాటలు..చేతలను జనం విశ్వసిస్తారు. అలాకాకుండా నిత్యం కేసీఆర్‌ని టార్గెట్ చేస్తూ ఉన్న విలువైన సమయాన్ని వృథా చేసుకుంటూ పోతే ఒకసారి ముఖ్యమంత్రి అయ్యా..ఇంకేం కావాలి? అని ఇంటర్వ్యూల్లో చెప్పుకోవడానికి మిగిలే సంతృప్తి తప్ప రాష్ట్రంలో కాంగ్రెస్ ఖతం అవుతుందన్నది కాదనలేని సత్యం.ఒక కేసీఆర్..ఒక రేవంత్..మధ్యలో కాంగ్రెస్ ఖతం అనేది ఇప్పుడు నడుస్తున్న రాజకీయంలోని అంతరార్థం.ఈ అర్థం హస్తిన కాంగ్రెస్ పెద్దలకు అర్థమవుతోందో లేదో? అర్థమయినా పోతే పోనీ మనకేంటి? అనే ధోరణిలో ఉన్నారా? అసలు కేసీఆర్ మార్క్ పాలనే జనం నోళ్లలో నానకుండా పాలన చేయాల్సిందిపోయి ఓ ముఖ్యమంత్రే నిత్యం అదిగో కేసీఆర్ అలా..ఇదిగో కేటీఆర్ ఇట్లా అంటూ జపం చేయడం రాజకీయ వైఫల్యం కాక ఏంటి? మీకు అధికారం కట్టబెడితే జన రంజక పాలన చేయడం మరచి నిత్యం ఏడుపుగొట్టు రాజకీయాలు చేస్తూ తేలని కమిషన్లు,దర్యాప్తులు చేపడుతూ ఉన్న సమయాన్ని వృథా చేయడం ఏం రాజకీయమో అని స్వంత పార్టీ నేతలే అంటున్నారు. ఖాళీ ఉన్న మంత్రి పదవులు భర్తీ చేయకుండా మూడేండ్ల కాలం పూర్తి చేయడం అవివేక రాజకీయమే కదా? ఎందరో ఆశావహులు ఉన్నారు.అలాంటి వారితో కనీసం సగం కాలానికన్నా మంత్రిపదవులు భర్తీ చేసి ఉంటే బాగుండేది. అదేవిధంగా ఖాళీగా ఉన్న కార్పొరేషన్ల పదవులు భర్తీ చేయకుండా నాన్చివేత ధోరణితో మూడేండ్ల కాలం పూర్తయింది.అంటే ఈ మూడేండ్ల కాలం అనవసరంగా వృథా చేసుకున్నట్లే కదా? పార్టీ మళ్లీ అధికారంలో వచ్చేది ఎప్పుడు? పార్టీనే నమ్ముకున్న కార్యకర్తలు, నేతలకు న్యాయం చేసేది ఎప్పుడు? వారికి పదవులు దక్కేది ఎప్పుడు? అంటే సమాధానమే లేదు.ఉన్న సమయాన్నే వృథా చేసిన అలసత్వ రాజకీయమే రేపటి రోజున కాంగ్రెస్ పార్టీ కొంపముంచనున్నది.మరి ఇంతటి తప్పటడుగుల రాజకీయాన్ని గాడిన పెట్టకుండా కేసీఆర్‌ని డ్యామేజీ చేసి మళ్లీ అందలం ఎక్కుతామన్నది రాజకీయ వ్యూహం అనుకుంటే అంతకన్నా మూర్ఖత్వం మరొకటి లేదు.అయితే అనేక తప్పటడుగులు.. మూర్ఖత్వపు నిర్ణయాలకు కాంగ్రెస్ పార్టీలో కొదవ ఉండదు. అందుకే కదా..జాతీయ పార్టీ నుంచి ప్రాంతీయ పార్టీల స్థాయికి ఆ పార్టీ తిరోగమనం ఉంది.అధికారంలో లేని రాష్ట్రంలో కొట్లాడే కన్నా అధికారం చిక్కిన రాష్ట్రంలో అధికారం నిలుపుకోవడం అత్యంత ముఖ్యం.మరి ఈ విషయం కాంగ్రెస్ ఢిల్లీ అధిష్టాన పెద్దలకు ఎందుకు అర్థం కావడం లేదో ?

........

**మానసాని కృష్ణా రెడ్డి**
**9618616110**
**8074124190**

................................